
వార్త నిర్భయం లో రిపోర్టర్లు కావలెను
సమాజం పట్ల అవగాహన, ప్రజా సమస్యలను ఎత్తిచూపగలిగే చైతన్యం ఉన్నవారికి ఇదే ఆహ్వానం..
తెలంగాణ& ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా పనిచేసేందుకు విలేకరులు కావలెను
సంచలనాల కథనాలతో సరికొత్త జర్నలిజం విలువలతో మీడియారంగంలో కొత్త శకం..
వార్తను వార్త లాగారాసే దమ్మున్న జర్నలిజంతో. చైర్మన్ ,ఎడిటర్ కాడేపాగు అశోక్ నేతృత్వంలో
వార్త నిర్భయం
ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ
సంప్రదించవల్సిన పోన్ నెం: 9949490828

తెలుగు దినపత్రిక
# వార్త నిర్భయం
సామాన్యుని చేతిలో సామాజిక అస్త్రం!
www.vaarhtanirbhayam.com
ఎడిటర్ కాడేపాగు అశోక్
ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ



తెలంగాణ - ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 01 సంచిక : 98 చీఫ్ ఎడిటర్: కాడేపాగు అశోక్ పేజిలు : 04, వెల రూ. 4రూ/ గురువారం- 05 - మార్చి - 2026
Published From Kurnool : Circulated at 'Kurnool Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram,

## శ్రీలంక తీరంలో ఇరాన్ నౌకపై సబ్‌మెరైన్ దాడి.. 101మంది గల్లంతు




- ఇజ్రాయెల్-అమెరికా కూటమి, ఇరాన్ మధ్య యుద్ధంతో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ శ్రీలంక దక్షిణ తీరంలో ఇరాన్‌కు చెందిన నౌకపై జలాంతర్గామి దాడి జరిగింది. ఈ దాడిలో 101 మంది గల్లంతయ్యారు.

కొలంబో: ఇజ్రాయెల్-అమెరికా కూటమి, ఇరాన్ మధ్య యుద్ధంతో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ శ్రీలంక దక్షిణ తీరంలో ఇరాన్‌కు చెందిన నౌకపై జలాంతర్గామి దాడి జరిగింది

## ప్రజలను ప్రేమించే నేను కావాలా? ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని నడిపే స్టాలిన్ కావాలా?

- అధికార డీఎంకే, సీఎం స్టాలిన్‌పై విరుచుకుపడ్డ విజయ్
- ఇప్పటికే తన అభిమానులు ఎన్నికల ప్రచారం మొదలుపెట్టేశారని వ్యాఖ్యలు



ఢిల్లీ : తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్‌పై తమిళగ వెట్రి కజగం (టీవీకే) చీఫ్ విజయ్ తీవ్ర విమర్శలు చేశారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలను ప్రేమించే విజయ్ కావాలా? లేదా ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని నడిపే స్టాలిన్ సర్ కావాలా? అని ప్రజలను కోరారు. సీఎం స్టాలిన్ తనను సైలెంట్‌గా ఉంచడానికి ప్రయత్నించినప్పటికీ, రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఇంట్లో ఉన్న విజయ్‌లను (అభిమానులు, కార్యకర్తలనుద్దేశించి) నిశబ్దంగా ఉంచలేరని ఎద్దేవా చేశారు. తంజావూరులో జరిగిన బహిరంగ సభలో విజయ్ ఈ మేరకు వ్యాఖ్యానించారు. "తాను నటించిన జననాయగన్ చిత్రానికి మద్దతు ప్రకటించినందుకు సీఎం స్టాలిన్‌కు ధన్యవాదాలు. తమిళనాడు త్వరలో టీవీకే సర్కార్ అధికారంలోకి వస్తుంది. మిగతా..2లో

## మోదీ పర్యటన తర్వాత ఇరాన్‌పై దాడులు.. ఇజ్రాయెల్ రాయబారి ఏమన్నారంటే..

- ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడి చేయడానికి రెండు రోజుల ముందు భారత ప్రధాని నరేంద్ర మోదీ ఇజ్రాయెల్‌లో పర్యటించారు.
- ఫిబ్రవరి 25, 26 తేదీల్లో రెండు రోజుల పాటు మోదీ పర్యటన సాగింది.



ఇరాన్ - ఇజ్రాయెల్ దేశాల మధ్య గత ఐదు రోజుల నుంచి యుద్ధం నడుస్తోంది. ఫిబ్రవరి 28వ తేదీన ఇజ్రాయెల్, అమెరికా దళాలు సంయుక్తంగా ఇరాన్‌పై బాంబు దాడులు చేశాయి. ఇరాన్ నాయకులే లక్ష్యంగా టెహ్రాన్‌లోని 30 చోట్ల బాంబు దాడులు జరిగాయి. ఈ దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీ, ఆయన భార్య, కూతురు, అల్లుడు, మనవడు ప్రాణాలు కోల్పోయారు. శనివారం జరిగిన దాడుల్లో ఖమేనీ చనిపోగా.. మరుసటి రోజు ఈ విషయాన్ని ఇరాన్ అధికారికంగా ప్రకటించింది. ఇజ్రాయెల్, అమెరికాలపై ప్రతి దాడులకు దిగింది.

ప్రధాని పర్యటన ముగిసిన రెండు రోజులకు..

ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడి చేయడానికి రెండు రోజుల ముందు భారత ప్రధాని నరేంద్ర మోదీ ఇజ్రాయెల్‌లో పర్యటించారు. మిగతా..2లో

## రాష్ట్రంలో 25 వేల మంది బోగస్ ఉద్యోగులు




- నకిలీ ఉద్యోగులను సృష్టించిన ఏజెన్సీలపై ఆడిట్ చేసి కేసులు పెట్టాలని ఆదేశం
- మార్చి 6 నుంచి 99 రోజుల పాటు 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక' కార్యక్రమం
- ఇసుక మాఫియా, అక్రమ మైనింగ్‌పై కఠినంగా లేకుంటే కలెక్టర్లపై చర్యలని హెచ్చరిక

## ఇవి మనిషి సృష్టించిన తీవ్ర విషాదాలు

- ఇరాన్‌లోని పాఠశాలపై మిస్సైల్ దాడిలో 165 మంది విద్యార్థినులు మృతి
- తీవ్ర ఆవేదన వ్యక్తం చేసిన కేటీఆర్
- ఈ యుద్ధాలు రాబోయే తరాలకు తీరని శోకాన్ని మిగిలిస్తాయని వ్యాఖ్య



హైదరాబాద్ : ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా జరుపుతున్న దాడులు తీవ్రరూపం దాల్చాయి. దక్షిణ ఇరాన్‌లోని మినాబ్ పట్టణంలో ఉన్న 'షజ్రే తయ్యెబా' బాలికల ప్రాథమిక పాఠశాలపై జరిగిన మిస్సైల్ దాడిలో 165 మంది విద్యార్థినులు మరణించారన్న వార్త ప్రపంచవ్యాప్తంగా విషాదం కలిగించింది. ఈ ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాల శిథిలాల కింద చిక్కుకుని మరణించిన ఆ 165 మంది బాలికల సామూహిక అంత్యక్రియలకు సంబంధించిన వీడియోలు, ఫొటోలను కేటీఆర్ తన అధికారిక ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. యుద్ధం వెనుక కారణాలు ఏవైనా, ఇలాంటి మారణహోమాలు మనిషి సృష్టించిన తీవ్ర విషాదాలని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ యుద్ధాలు రాబోయే తరాలకు కేవలం తీరని శోకాన్ని, వినాశనాన్ని మాత్రమే మిగుల్చుతాయని కేటీఆర్ హెచ్చరించారు.

## ఐఏఎస్, ఐపీఎస్‌లను బెదిరిస్తున్నారు

ముఖ్యమంత్రిపై హరీశ్ రావు సంచలన ఆరోపణలు

- ముఖ్యమంత్రికి పరిపాలన చేయడం రావడం లేదని విమర్శ
- ఐపీఎస్, ఐఏఎస్‌లను పదేపదే బదిలీ చేస్తున్నారన్న హరీశ్ రావు
- రెండున్నరేళ్లలో దుసార్లు భారీ ఎత్తున బదిలీ చేశారన్న హరీశ్ రావు



హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఐఏఎస్, ఐపీఎస్‌లను బెదిరిస్తున్నారంటూ బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు సంచలన ఆరోపణలు చేశారు. కలెక్టర్ల సదస్సులో ఆయన బెదిరింపు ధోరణిలో మాట్లాడుతున్నారని ఆరోపించారు. మిగతా..2లో

## 12 ఏళ్లకోసారి వచ్చే మహా ఘట్టం - ఇంద్రకీలాద్రిపై 'మహా కుంభాభిషేకం'



విజయవాడ కనకదుర్గమ్మ సన్నిధిలో అద్భుత ఆధ్యాత్మిక ఘట్టం
మార్చి 6 నుంచి 8 వరకు వేడుకలు
విచ్చేయనున్న కంచి కామకోటి పీఠాధిపతి
ముఖ్యమంత్రి, మంత్రులకు ప్రత్యేక ఆహ్వానాలు

అమరావతి : బెజవాడ దుర్గమ్మ ఆలయం ఒక అద్భుతమైన ఆధ్యాత్మిక ఘట్టానికి వేదిక కాబోతోంది. అదే 'మహా కుంభాభిషేకం'. ఇది ప్రతి ఏటా వచ్చే పండుగ కాదు. పన్నెండేళ్లకు (పుష్కర కాలం) ఒకసారి మాత్రమే వచ్చే అత్యంత అరుదైన, పవిత్రమైన క్రతువు. ఆగమ శాస్త్రోక్తంగా ఈ నెల 6 నుంచి 8వ తేదీ వరకు మూడు రోజుల పాటు ఇంద్రకీలాద్రిపై ఈ మహా యజ్ఞం కన్నుల పండువగా జరగనుంది. ఈ ఉత్సవం కేవలం ఒక పండుగ మాత్రమే కాదు, మిగతా..2లో

## ఆరంభంలోనే నిప్పులు కక్కుతున్న సూర్యుడు



వడదెబ్బ బారిన పడకుండా ఈ జాగ్రత్తలు తీసుకోండి
మార్చి ఆరంభంలోనే మండిపోతున్న ఎండలు
వరంగల్ జిల్లాలో 36 డిగ్రీలకు చేరుకున్న ఉష్ణోగ్రత
వాతావరణ శాఖ విడుదల చేసిన వెదర్ ఔట్ లుక్ లో వెల్లడి

హైదరాబాద్: ఈ ఏడాది ఫిబ్రవరిలోనే ఎండలు మొదలయ్యాయి. రోజురోజుకూ ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. దీంతో ఈ నెల, ఏప్రిల్ , మే నెలల్లో పరిస్థితి ఏమిటనే ఆందోళన మొదలైంది. వరంగల్ జిల్లా దోర్నకల్ లో ఉష్ణోగ్రత మంగళవారం 36 డిగ్రీలకు చేరుతుంది. గత వారం రోజుల నుంచి ఉక్కపోత అధికంగా ఉండటంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. మరి రానున్న రోజుల్లో పగలు, రాత్రి వేళల్లో సాధారణం కన్నా అధిక ఉష్ణోగ్రత నమోదయ్యే అవకాశం ఉందని మిగతా..2లో

## సత్తెనపల్లిలో నాకున్న 22 ఎకరాల పొలాన్ని సర్వే చేయాలని నోటీసులు ఇచ్చారు




- తన ఆస్తులను లక్ష్యంగా చేసుకుని వేధిస్తున్నారన్న అంబటి
- చంద్రబాబు, లోకేశ్ కు వేరే పనేం లేదా అని ప్రశ్న
- గుంటూరులోని తన నివాసానికి కూడా నోటీసులు ఇచ్చినా ఆశ్చర్యపోనని వ్యాఖ్య

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ కక్ష సాధింపు చర్యలు మితిమీరిపోయాయని, కూటమి ప్రభుత్వం తన ఆస్తులను లక్ష్యంగా చేసుకుని వేధిస్తోందని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత అంబటి రాంబాబు ఆరోపించారు.

## వర్సిటీల్లో 3,371 పోస్టులు ఖాళీ
# 3 నెలల్లో యుద్ధప్రాతిపదికన భర్తీ



- పాఠశాల విద్యాశాఖ, ఉన్నత విద్యాశాఖ బడ్జెట్ డిమాండ్లపై అసెంబ్లీలో మాట్లాడిన మంత్రి నారా లోకేశ్
- 2019-24 మధ్య విద్యాశాఖలో తీవ్ర విధ్వంసం జరిగిందని, 10 లక్షల మంది విద్యార్థులు బడులకు దూరమయ్యారని వెల్లడి

అమరావతి : విద్యా రంగంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయని మంత్రి నారా లోకేశ్ అన్నారు. అలానే ఆంధ్రా మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రపంచానికి చూపిస్తామని తెలిపారు. పాఠశాల విద్యాశాఖ బడ్జెట్ రూ.32,308 కోట్లు, ఉన్నత విద్యాశాఖ రూ.2,566 కోట్ల బడ్జెట్ డిమాండ్లపై మంత్రి అసెంబ్లీలో మాట్లాడారు. 2019-24 మధ్య విద్యాశాఖలో తీవ్ర విధ్వంసం జరిగిందని, 10 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ బడులకు దూరమయ్యారని మండిపడ్డారు. మిగతా..2లో

## మంత్రి ఆనంపైకి దూసుకొచ్చిన వైఎస్సార్సీపీ సభ్యులు

మండలిలో గందరగోళం



- శ్రీవారి లడ్డూ అంశంపై శాసనమండలిలో వాగ్వాదం
- మంత్రి ఆనం పైకి దూసుకొచ్చిన వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ మాధవరావు
- మంత్రుల జోక్యంతో సర్దుమణిగిన ఇరువర్గాల మధ్య ఘర్షణ

అమరావతి : తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారం పై దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మిగతా..2లో

## శిఓశి శ్రీ సద్గురువేనమః

## శ్రీధర శివరామ దీక్షిత అచలగురు సంప్రదాయం





ఏదుల మండలం మార్చి04( వార్త నిర్భయం )

ముష్టిపల్లి గ్రామం నందున పెద్దకొత్తపల్లి మండలం కోమండ్ల నల్లనయ్య గృహమున అఖండ గురుపూజ కార్యక్రమం శ్రీమన్నారాయణ గురుపీఠము శ్రీధర శివరామ దీక్షిత అచల గురు సాంప్రదాయం ఆచల గురు మందిరము అచల ఆశ్రమము తెలంగాణ రాష్ట్రము నాగర్ కర్నూల్ జిల్లా చందుపట్ల గ్రామము అచల ఆశ్రమం పీఠాధిపతులు శ్రీ శ్రీ పరమానంద శంకర్ నారాయణ స్వాముల వారు వారి ఆధ్వర్యంలో గురుపూజ మహోత్సవ కార్యక్రమానికి గురు పుత్రుల అందరికీ ఆహ్వానం రేపు అనగా తేది 5-3-2026.. గురువారం రోజున సాయంత్రం 6:00 గంటలకు కోమాండ్ల నల్లన్నయ్య ముష్టిపల్లి గ్రామం వారి స్వగృహంబున శ్రీ శ్రీ దక్షిణా మూర్తి స్వామి వారి గురు పాద పూజ కార్యక్రమం ఉంటుంది. విషయం ఏమనగా శ్రీ శ్రీ దక్షిణా మూర్తి దీక్ష సందర్భంగా మన గ్రామం లో మా స్వగృహం నుంచి గురువారం సాయంత్రం 4:00 గంటలకు జెండా ఊరేగింపు తో వెళ్లి గ్రామం లో గల ఆలయాలు అయినట్టు వంటి శివాలయం దగ్గర అభిషేకం కార్యక్రమం చెన్నకేశవ స్వాముల వారికి పుష్ప బజనతో భక్తి పాటలతో శ్రీ శ్రీ దక్షిణా మూర్తి స్వామి వారి అఖండ పాదపూజ కార్యక్ర మం ఉంటుంది.తరువాత కార్యక్రమానికి వచ్చేసినటువంటి గురువులకు పెద్దలకు సన్మాన కార్యక్రమం ఉంటుంది తరువాత భోజన కార్యక్రమం ఉంటుంది. భోజనం తర్వాత ఉపన్యాస కార్యక్రమాలు భజన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.మరుసటి రోజు ఉద యం మంగళ హారతి కార్యక్రమం ఉంటుంది. కావున ఈ యొక్క గురు పూజ కార్యక్రమం లో గురు భక్తులు భజన పారులు ప్రజలు అందరు పాల్గొని తీర్థప్రసాదాలు తీసుకోగలరని కోరుతున్నాము ఇట్లు. చందుపట్ల గ్రామ అచల ఆశ్రమ నిర్వహణ కమిటీ. ఆహ్వా నించువారు. కోమాండ్ల నల్లన్నయ్య కోమాండ్ల వెంకటయ్యముష్టిపల్లి గ్రామంమొబైల్ నెంబర్ :9440465549

## మంజీరా నదిలో నీట మునిగి

## ఇద్దరు యువకులు మృతి ఆచంపల్లిలో విషాద ఛాయలు





బోధన్ పట్టణం మార్చి 4 వార్త నిర్భయం :రంగుల పండుగ హోలీ వేళ నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని అచన్ పల్లిలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. సరదాగా గడుపుదామని మంజీర నదికి స్నానాలకు వెళ్లిన ఇద్దరు యువకులు మృత్యువాత పడ్డారు. మహారాష్ట్ర సరిహద్దులోని ఎస్గి వద్ద గోదావరి నదిలో మునిగి రోని చౌదరి మరియు సాయికుమార్ అనే యువకులు ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న మహారాష్ట్ర, తెలంగాణ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేశారు. అనంతరం మృతదేహాలను వెలికితీసి వారి తల్లిదండ్రులకు అప్పగించడంతో ఆయా కుటుంబాల్లో విషాద ఛాయలు అలముకున్నాయి.

## సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో

## 10 వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ





సూర్యాపేట బ్యూరో మార్చి 4 వార్త నిర్భయం

సూర్యాపేట జిల్లా యువజన సంఘం ఆధ్వర్యంలో బుధవారం ప్రభుత్వ నెంబర్ 2 స్కూల్ లో పదవ తరగతి పరీక్షలకు సన్నదమవుతున్న 54 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఆర్యవైశ్య మహాసభ కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్,యువజన సంఘం అధ్యక్షులు బొమ్మిడి అశోక్ లు మాట్లాడుతూ విద్యారులు ఇష్టపడి చదివి మంచి ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు. 10 వ తరగతి లో పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు రూ.5116 నగదు బహుమతి అందజేస్తామని తెలిపారు.జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం నాయకులు యమా సంతోష్ మాట్లాడుతూ స్కూల్ లో విద్యాబుద్ధులు నేర్పుతున్న ఉపాధ్యాయురాలు కోరిక మేరకు ప్యాడ్స్ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య మహాసభ నాయకులు శ్రీరంగం రాము తదితరులు పాల్గొన్నారు.


# దేవరకద్రలో హోలీ సంబరాలు



దేవరకద్ర మార్చ్ 4 వార్త నిర్భయం : - దేవరకద్రలో హోలీ పండుగ సందర్భంగా మున్సిపాలిటీలో కాకుండా మండలంలోని వివిధ గ్రామాల్లో యువకులు, గ్రామస్తులు మహిళలు హమాలీ లు సెలవు హోలీ సంబరాలు అంగరంగ వైభవంగా సంబరాలు నిర్వహించారు. రంగులు చల్లుకుంటూ పాటలు నుత్యాలతో ఉత్సాహంగా పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకొని స్నేహభావాన్ని చాటుకున్నారు. హోలీ పండుగ ఐక్యతకు ప్రతికగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు నాయకులు యువకులు గ్రామస్తులు హమాలి చిన్నారులు తదితరులు పాల్గొని హోలీవేడుకలను విజయవంతం చేశారు.

# ఇరాన్ పై అమెరికా దాడుల్ని ఖండిస్తూ బొమ్మ దహనం చేసిన అఖిల భారత రైతు సంఘం నాయకులు

ఎడపల్లి మార్చ్ 4 వార్తా నిర్భయం :ఎడుపల్లి మండల్ కేంద్రంలో అఖిల భారత ఐక్య రైతు సంఘం యూనియన్ ఆఫీసులో అమెరికా ఒప్పంద వాణిజ్య పథకం అఖిలభారత ఐక్య రైతు సంఘం మీటింగ్ రాష్ట్ర కమిటీ సభ్యులు గుమ్మల గంగాధర్ నడిపి నాగన్న మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేసుకున్న వాణిజ్య ఒప్పందం భారత దేశ రైతాంగానికి గొడవలు పెట్టుగా మారబోతున్నది అమెరికా నుంచి రైతాంగానికి సంబంధించిన పప్పు దినుసులు కావచ్చు అట్లాగే మన పత్తి ఈ అనేక రకాల దినుసులు దిగమతి చేసుకుంటే భారతంలో ఉన్న రైతాంగం 60% మంది వ్యవసాయంపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు ఇక్కడ పండించిన పంటలకు మార్కెట్ లేక తక్కువ ధరకు అమ్ముకోవాల్సి వస్తది ఇప్పటికే ఒకపక్క ప్రకృతి పంటల పైన వర్షాలతోటి అనేక రకాల పంటలు నష్ట జరుగుతున్నది రైతాంగం నష్టపోతున్నారు ఈ ఒప్పందం వల్ల రైతులు ఏదైతే దీని మీద ఆధారపడి జీవిస్తున్నారు రేపు రైతాంగానికి పూర్తిగా వాళ్ళ జీవన ఉపాధి దెబ్బతింటది కాబట్టి ఈ వెంటనే వానిజం ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలి అట్లాగే రైతులు పప్పు దినుసులు గాని వరి గాని పత్తి గాని సోయావీన్ గాని చెరుకు గాని ఏవైతే రైతులు పంటలు పండిస్తున్నారు ఈ రైతాంగానికి పండించిన పంటలకు అనుగుణంగా మన కేంద్ర ప్రభుత్వము దీనికి అనుకూలంగా రైతాంగంకు గిట్టుబాటు ధర అట్లాగే గ్యారెంటీ చట్టం అవసరము కాబట్టి గ్యారెంటీ చట్టం అమలు చేయాలా స్వామినాథ సిఫార్సు ఏదైతే చేసిందో అది అమలు చేయాలా మన వ్యవసాయం పై ఆధారపడుతున్న వ్యవసాయ కూలీలు ఏదైతే రోజువారి కూలీలు పనిచేస్తున్నారు గతంలో ఈ గ్రామీణ ప్రాంతంలో పనిచేస్తున్న కూలీలకు అప్పుడున్న కేంద్ర ప్రభుత్వము ఈ బడ్జెట్ కేటాయింపుల్లో 90 శాతం ఈ వ్యవసాయ కూలీలకు బడ్జెట్ కేటాయిస్తే ఈరోజు ఇప్పుడున్న కేంద్ర ప్రభుత్వము 60 శాతం నుంచి తక్కువగా ఈరోజు బడ్జెట్ కేటాయించింది అట్లాగే ఒక 120రోజులు పని దినాలు పెంచుతున్న అప్పటికి ఇది కోత అంటే కోత టైంలో గాని బీజా టైములలో సుఖ ఈ పని పనిచేసే మా తర్వాత పని ఏర్పాటు చేయాలని ఉన్నది ఇందులో చట్టంలో సరైంది కాదు ఎందుకంటే ఈరోజు అనేక ధరలు పెరుగుతున్నాయి పప్పు దినుసులు ధరలు గానీ మంటలు నెల ధరలు గాని మన తర్వాత చదువుకున్న పిల్లల ఫీజుల విషయంలో కానీ అనేక ఈ రోజు ధరలతో ఈరోజు వారికి కూలి చేస్తున్న వ్యవసాయ కూలికి తను అర్ధాలతో జీవిస్తున్నాడు కాబట్టి ఆయనకు తక్షణము 600 రూపాయలు రోజువారి కూలీ మన కేంద్ర ప్రభుత్వం మరో 100 రోజుల పనిలో కనిపించాలి అట్లాగే అందులో ఏదైనా అనుకోకుండా జరిగి చనిపోతే ఆయన ఒక తక్షణం 10 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం . ఈరోజు వ్యవసాయంలో మన రాష్ట్ర పరిధిలో యూర్య కొడితే ఏర్పడ్డది ఆ యూరియా కొడితే తక్కువ సంఖ్య యూరియా మ్యాప్ మన గవర్నమెంటు తీసుకరావడం జరిగింది ఈ మ్యాప్ ద్వారా రైతులకు చాలామందికి అర్థం కాక ఈరోజు యూరియా కావాలని రోడ్ల పైన సూసైడ్ ల పైన అనేక ధర్నాలు రైతు ఈరోజు రోడ్డు మీద సర్పంచు అని అడుక్కునే దుస్థితి ఏర్పడ్డది ఎందుకంటే పైసలు పెట్టిన ఈరోజు యూరియా దొరికిన పరిస్థితి ఏర్పడ్డది పొట్ట దశలు ఉన్నది కాబట్టి కచ్చితంగా యురే అవసరం ఉంటది



తక్షణము రైతులకు సరిపడ అంత యూరిని సొసైటీ ద్వారా గాని ఇతరుల ద్వారా గాని రైతులకు విరి అందించాలని డిమాండ్ చేస్తున్నాం రైతు భరోసా ప్రకటించినప్పటికీ ఆ రైతు భరోసా ఇప్పటికీ విడుదల కాలేదు ఇప్పుడు మార్చి నెల ఫస్ట్ తారీకు వచ్చిన ఈరోజుకు రైతుబంధు విడుదల చేయలేదు రైతు భరోసా సుఖ వెంటనే విడుదల చేయాలన్నది మేము ఆ డిమాండ్ చేస్తున్నాం ఈ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేక విధానాలు చేస్తున్నారు దీనికి రైతాంగం రైతు కూలీలంత పెద్ద ఎత్తున రేపు రేపు ఇచ్చే పిలుపుల భాగస్వామ్యం విజయవంతం చేస్తారు దానికి భాగస్వాములు పోరాటంలో పాల్గొంటారని మేము దుబాయిలో జరుగుతున్న దాడులను ఇరాక్ దేశం దుబాయ్ పైన చేస్తున్న దాడులను ఖండిస్తున్నాం.................................ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు కాశ రవి సుల్తాన్ సాయిలు సిద్ధ పోశెట్టి హనుమాన్లు ఆలూరు లక్ష్మణ్ గంగారం చింతల పోశెట్టి తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇ కిడ్స్ స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్.

**స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ ప్రత్యేక ప్రోగ్రాం ద్వారా**

**భవిష్యత్తులో కిలక పాత్ర**

వనపర్తి ప్రతినిధి మార్చి 4 (వార్త నిర్భయం)

వనపర్తి పట్టణంలో ప్రముఖ విద్యా సంస్థ అయిన నారాయణ స్కూల్లో విద్యా సంవత్సరంలోని టర్మ్ -2 ముగింపునకు అనుసంధానంగా విద్యార్థి కేంద్రీత విద్యకు నూతన నాశీదిగా స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ బుధవారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఇ కిడ్స్ ఆర్ & డీ సంగీత ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం మరియు ప్రాముఖ్యతని ప్రిన్సిపల్ బయందర్ వివరి స్తూ విద్యార్థులు టర్మ్-2 లో నేర్చుకున్న పాఠ్యాంశంలోని ప్రతి విషయాన్ని తల్లిదండ్రుల సమక్షంలో తామే ప్రదర్శించే కార్యక్ర మం గా పేర్కొన్నారు. అంతేకాకుండా స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ అనే ప్రత్యేక ప్రోగ్రాం ద్వారా విద్యార్థుల ఆత్మవిశ్వా సాన్ని మరియు భవిష్యత్తులో సమాజంలో ఆత్మనిర్భరులుగా తీర్చిదిద్దడం లో కీలక పాత్ర పోషిస్తుందని వారియొక్క అవగా హన, ఆత్మవిశ్వాసం, కమ్యూనికేషన్ స్కిల్స్, ప్రెసెంటేషన్ నైపుణ్యాలన్నీ ఆచరణలో చూపించడానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. అంతేకాకుండా నారాయణ స్కూల్ లో జరిగే ఇటువంటి ఆవిష్కరణత్మక కార్యక్రమాలు తమ పిల్లలలో మెరుగుపడుతున్న విద్యాభివృద్ధికి ఇది ఒక శాస్త్రీయ నిదర్శ నంగా నిలుస్తుందని మేధావి వర్గాలకు చెందిన తల్లిదండ్రులు నారా యణ విద్యా సంస్థలను కొనియాడారు. కార్యక్రమంలో తెలంగాణ నారాయణ విద్యాసంస్థల యొక్క జీఎం గోపాల్ రెడ్డి



, డీజీఎం వెంకటరమణారెడ్డి , ఏజీఎం వెంకట రెడ్డి , ఆర్ & డీ సంగీత , ప్రిన్సిపాల్ బయందర్ , చాంప్స్ కోఆర్డినేటర్ మాధురిగారు, వైస్ ప్రిన్సిపాల్ రవలి గారు,అడ్మినిస్ట్రేటివ్ ఆఫీ సర్ శంకర్‌రెడ్డి విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై ఎరుపెక్కని ఎర్రజెండా..

**రంగు మారుతున్న ఎర్రజెండ**

**ఖమ్మం ఘటనలో విఫలం**

**కమ్యూనిస్టులు రోజురోజుకూ పోరాట పటిమ తగ్గుతుందా.**

**ఎర్రజెండాలు పుట్టిల్లు ఖమ్మంలో ఘోర వైఫల్యం.**

**బీజేపీలో ఆ నలుగురు అన్నట్టుగా కమ్యూనిస్ట్ ల్లో కూడా కొంతమంది నాయకులే.**

హైదరాబాద్ మార్చి 4 (వార్త నిర్భయం) ఉద్యమాలకు ఊపిరైన కమ్యూనిస్టులు కరువయ్యారు. నాడు ఏ సమస్య వచ్చినా ముందుండే ఎర్ర జండాల రంగు మారుతోంది. అధికార పార్టీలకు మద్దతు పలుకుతూ మమ అంటున్నాయి. ఖమ్మం ఘటనపై స్పందించాల్సిన కమ్యూనిస్ట్ లు మోనం దాల్చాయి ఎర్ర జండా పట్టుకున్న చేతులు ఇతర పార్టీల జండాలు పట్టుకోవడంలో ముం ముందుంటున్నాయి. తెలంగాణ లో సిపిఐ, సిపిఎం లది ఒక చరిత్ర, ప్రజల పన నిలబడే వారిగా ప్రత్యేక గుర్తింపు ఉంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కమ్యూనిస్ట్ లు చేబట్టిన బషీర్ బాగ్ ఉద్యమం ఇప్పటికి గుర్తుండి పోతోంది అటువంటి కమ్యూనిస్ట్ ఉద్యమం నాటి




నుంచి నేటి వరకు కనిపించలేదు. పార్టీల సిద్ధాంతాలు మర్చి కమ్యూనిస్టు, విధానాలు వీడి వ్యక్తిగత అవసరాలు, స్వప్రయోజ నాలు, అధికార కాంక్ష, అధికార దుర్వినియోగం, అధికార పార్టీలకు తోక పార్టీలుగా మారి పోయాయి. గతంలో ఎ చిన్న సమస్య వచ్చినా, ఇల్లు కూల్చివేస్తున్న, నిరుద్యోగులు ఉద్యమం చేస్తున్న, బస్సు, విద్యుత్ నీటి చార్జీలు పెంచినా వారి తరపున ఎర్ర జండాలతో కమ్యూనిస్ట్ లు ముందుండే వారు కానీ నేడు ఆ పరిస్థితి లేకుండా పోయింది. కమ్యూనిస్ట్ నాయకులు అధికారం ఏ పార్టీది ఉంటే ఆ పార్టీతో రాజీ పడడం అలవాటు చేసుకున్నారు. అధికార పార్టీలతో, ప్రభుత్వాలతో మిలాఖత్ కావడం నేర్చుకున్నారు. సిద్ధాంతాలను పక్కన బెట్టి ఆర్థిక అవసరాలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఫలితంగా కమ్యూనిస్ట్ లు వారి ఉచ్చులో పడి ఉద్యమాలను మర్చి పోయారు. ఉద్యమాల ఊపిరి తీసిన వారు ఎ ఎన్నికల్లో కూడా స్వంతంగా పోటీ చేసే



పరిస్థితి రాష్ట్రంలో లేకుండా పోయింది. ఈ కారణంగా ఉనికి కోసం అధికారం లో ఉండడం కోసం గెలుపు అవకాశం ఉండే పార్టీ తో పొత్తుకు ప్రాధేయ పడి ఒకటి రెండు సీట్లు అడుక్కునే పరిస్థితి కి కమ్యూనిస్ట్ లు దిగజారారు.ప్రాంతీయ పార్టీలకంటే వెనుక బడి పోయారు . పార్టీకి, ప్రజా ఉద్యమాలకు ఇచ్చే ప్రాధాన్యతను మర్చి మర్చి కుటుంబం కోసం ఆలోచించే ధోరణి కమ్యూనిస్ట్ ల్లో పెరిగింది. పదవుల కోసం పాకులాడడం, స్వార్థం పెరుగడంతో వారి ప్రతిష్ట అంత కంతకు దిగజారి పోతోంది.. బీజేపీలో ఆ నలుగురు అన్నట్టుగా కమ్యూనిస్ట్ ల్లో కూడా కొంతమంది నాయకులే ఉన్నారు. తెలంగాణ లోని ప్రతి ఊర్లో ఉండే ఎర్ర జండా దిమ్మెలు ఇతర పార్టీలకు దిమ్మె లుగా మారిపోయాయి. ఇప్పటి కైనా కమ్యూనిస్ట్ లు స్థానిక సమస్యలే ఎ జండాగా ముం దుకు వెళితే అక్కున చేర్చు కునేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారనేది మాత్రం వాస్తవం.

# ప్రజా పాలన కాదు ప్రజా విద్రోహ పాలన.

**ప్రగతి ప్రణాళిక కాదు..... పంచుకోవడం,దోచుకోవడం అస్మదీయులకు పంచి పెట్టడం.**

**మహిళలకు 2500,తులం,బంగారం,4000 ఆసరా పింఛన్లు రాలేదు.**

**రేవంత్ రెడ్డికి ప్రజా ఆగ్రహం తప్పదు.**

**నందిమల్ల.అశోక్ జిల్లా మీడియా కన్వీనర్**

వనపర్తి ప్రతినిధి మార్చి 4 (వార్త నిర్భయం)ప్రభుత్వం మార్చి 6నుండి జూన్ 12వరకు నిర్వహించబోయే ప్రజా పాలన..ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అభాసుపాలు కావడం తప్పదని బి. ఆర్. ఎస్ జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల. అశోక్ అన్నారు.పరిపాలన చేతకాక,ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో విఫలమై రేవంత్ రెడ్డి రోజుకో నాటకాని తెరపైకి తెస్తున్నారని నందిమల్ల.అశోక్ తీవ్రంగా మండిపడ్డారు. ఈ సందర్భంగా విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలల పెల్లుబికిన అసంతృప్తి,ఆగ్రహాని పక్కదోవ పట్టించడానికి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పేరిట కాలయాపనకు సిద్ధపడుతు న్నారని 420హామీలు, ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో విఫలం కావడమే కాక కె.సి.ఆర్ అందించిన సంక్షేమ పథకాలు కె.సి.ఆర్ కిట్టు,కంటి వెలుగు,రైతు బంధు,రైతు బీమా,రైతు రుణ మాఫీ,24గంటల ఉచిత.విద్యుత్,విద్యార్థులకు విద్యా బరోసా ఎగ్గొట్టిన ఘనత



రేవంత్ రెడ్డి ప్రభుత్వానిది అని అశోక్ దుయ్యబట్టారు. ప్రజా పాలన పేరిట గ్రామాలకు పట్టణాలకు వచ్చే కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఇచ్చిన హామీలు నెరవేర్చి మా దగ్గరకు రావాలని నిలదీయాలని అశోక్ పిలుపునిచ్చారు. రైతులకు యూరియా పంపిణీ చేయడం చేతకాని ప్రభుత్వం,సకాలంలో రైతు భరోసా ఇవ్వలేని ప్రభుత్వం,గురుకుల పాఠశాలల్లో విద్యార్థుల ఆత్మహత్యలు నివారించలేని ప్రభుత్వం.2లక్షల ఉద్యోగాలు ఇవ్వలేని ప్రభుత్వం.వృద్ధులను,దివ్యాంగులకు ఆసరా పింఛన్లు ఇవ్వలేని ప్రభుత్వం,మహిళలకు 2500 ఇవ్వలేని ప్రభుత్వం,కళ్యాణ లక్ష్మీతో పాటు తులం బంగారం ఇవ్వలేని ప్రభుత్వం, బాలింతలకు కె.సి.ఆర్ కిట్టు ఇవ్వలేని ప్రభుత్వం,వృద్ధులకు కంటి వెలుగు పథకం ఇవ్వలేని ప్రభుత్వం సంక్షేమం పేరుతో ప్రజలను మోసం చేయడానికి ప్రగతి ప్రణాళిక సిద్ధం చేసిందని అశోక్ తీవ్రంగా విమర్శించారు. ఎన్నికలలో.అధికారం,ప్రలోభాలు,ధన ప్రవాహంతో గెలిచినంత మాత్రాన ప్రజల మద్దతు ఉందని అనుకోవడం మూర్ఖత్వం అని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజల ఆగ్రహానికి గురికావడం తప్పదని నందిమల్ల.అశోక్ జోస్యం చెప్పారు.ఈ సమావేశము లో యువత అధ్యక్షులు సూర్యవంశం.గిరి,మైనారిటీ అధ్యక్షులు జోహెబ్ హుస్సేన్,సీనియర్ నాయకులు వెంకట్ సాగర్, సయ్యద్. జమీల్, మంద. రాము, విజయ్, సాయికుమార్ తదితరులు ఉన్నారు.

# గ్రామ సమగ్ర అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకం

**సర్పంచుల శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

సూర్యాపేట బ్యూరో మార్చి 4 వార్త నిర్భయం గ్రామ సమగ్ర అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం లో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు. సర్పంచులకు ఈనెల 2 నుండి 7వ తేదీ వరకు 3వ విడత సూర్యాపేట ,ఆత్మకూర్ (ఎస్), మునగాల,చివ్వేంలపెన్‌పహాడ్ మండలాల సర్పంచులకు శిక్షణ ఇస్తున్నారు. శిక్షణ కార్యక్రమానికి హాజరైన కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ సర్పంచులు పంచాయతీరాజ్ చట్టం, ప్రభుత్వ పథకాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. గ్రామ పంచాయతీ పనుల నిర్వహణ, గ్రామ అభివృద్ధి ప్రణాళికల




రూపకల్పన, ప్రభుత్వం అమలు చేస్తున్న కుటుంబ సంక్షేమం, విద్య, ప్రజారోగ్యం, సామాజిక అభివృద్ధి వంటి అంశాలపై ఈ శిక్షణలో అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు. అందువల్ల ప్రతి ఒక్క సర్పంచ్ ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తద్వారా తమ గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా



తీర్చిదిద్దుకోవాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతికతను వినియోగించుకోవాలని, సాంకేతిక అంశాల పట్ల కూడా అవగాహన కలిగి ఉండాలని సూచించారు. తద్వారా ప్రజా సౌకర్యాలపై మరింత శ్రద్ధ పెట్టవచ్చని అన్నారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి యాదగిరి, సర్పంచులు పాల్గొన్నారు.

# బొల్లారంలో భూదందా బహిర్గతం

**అనుమతుల్లేకుండా వెంచర్**

**నిబంధనలకు విరుద్ధంగా ప్లాట్ల విక్రయాలు,**

**అధికారులపై అనుమానాలు...**

దేవరకద్ర మార్చ్ 4 వార్త నిర్భయం : – దేవరకద్ర మండల పరిధిలోని బొల్లారం గ్రామంలో అక్రమంగా ఏర్పాటు చేసిన వెంచర్‌పై స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ రహదారి పక్కన భూమి సర్వే నం.137లో 1.06 ఎకరాల విస్తీర్ణంలో వెంచర్ ఏర్పాటు చేసి, అనుమతులు లేకుండానే ప్లాట్ల విక్రయాలు కొన సాగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**23 ప్లాట్లు ఒక్కొక్కటి రూ.5 నుంచి 6 లక్షలు...**

1.06 ఎకరాలను 5566 చ.గజాలుగా మార్చి మొత్తం 23 ప్లాట్లుగా విభజించారు. ఒక్కో ప్లాటును 181 గజాల చొప్పున లేఅవుట్ చేసి, ఒక్క ప్లాటును రూ.5 లక్షల నుంచి రూ.6 లక్షల వరకు విక్రయిస్తున్నట్లు సమాచారం. అయితే ఈ వెంచర్‌కు గ్రామ పంచాయతీ నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోలేదని, కనీసం పంచాయతీకి కేటాయించాల్సిన 10 శాతం ఓపెన్ స్పేస్‌ను కూడా వదలలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే కొంతమంది కొనుగోలు దారులు నగదు చెల్లించి ప్లాట్లు కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. రహదారి పక్కనే ప్లాట్ల విక్రయాలు జోరుగా కొనసాగుతున్న ప్పటికీ సంబంధిత అధికారులు స్పందించకపోవడం పై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**నిబంధనలకు విరుద్ధంగా రోడ్లు...**


ప్రభుత్వ నిబంధనల ప్రకారం వెంచర్‌లో కనీసం 25 అడుగుల వెడల్పుతో రోడ్లు ఏర్పాటు చేయాలి. అయితే ఇక్కడ కేవలం 15 అడుగుల రోడ్లు మాత్రమే వేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇదికాక, కోయిల్సాగర్ సమీపంలో ఉన్న ఈ భూమిలో రోడ్డు నుంచి కనీసం 50 అడుగుల మేర స్థలం వదలాల్సి ఉండగా, 30 అడుగులు కూడా వదలకుండా ప్లాట్లు రూపొందించినట్లు విమర్శలు వస్తున్నాయి. ఈ విషయమై బొల్లారం గ్రామ పంచాయతీ కార్యదర్శి శివకుమార్‌ను వివరణ కోరగా, ఈ వెంచర్‌కు పంచాయతీ నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోలేదని స్పష్టం చేసినట్లు సమాచారం.

**రెవెన్యూ అధికారులపై అనుమానాలు....**

అనుమతులు లేకుండానే ప్లాట్ల విక్రయాలు, రిజిస్ట్రేషన్లు జరగడం పై రెవెన్యూ అధికారుల పాత్రపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నిబంధనల ప్రకారం గుంటల వారీగా రిజిస్ట్రేషన్‌కు అవకాశం లేకపోయినా, మధ్య వర్తి ఒక్కో రిజిస్ట్రేషన్‌కు రూ.8 వేలు వసూలు చేస్తూ వ్యవ హారం జరుపుతున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రక్రియలో అధికారు లకు కూడాడబ్బులుఅందుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**చర్యలు తీసుకోవాలని డిమాండ్..**

గ్రామంలో అక్రమంగా సాగుతున్న ఈ వెంచర్‌పై వెంటనే విచారణ జరిపి, నిబంధనలకు




విరుద్ధంగా ప్లాట్ల విక్రయాలు చేపట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. భవిష్యత్తులో ఇలాంటి అక్రమాలు పునరావృతం కాకుండా పర్యవేక్షణ కట్టుదిట్టం చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ రంగనాథ స్వామి రథోత్సవం

**రూ. 32 కోట్లతో పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు**

**చర్యలు చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం**

**వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి.**

వనపర్తి ప్రతినిధి మార్చి 4 (వార్త నిర్భయం)

వనపర్తి జిల్లా శ్రీరంగాపురం మండల కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ రంగనాయక స్వామి ఆలయంతో పాటు, రహదారులు వసతి గృహాలు, రంగసముద్రాన్ని అభివృద్ధి పరిచి బోటింగ్ ఏర్పాటు చేసేందుకు, రంగసముద్ర నుంచి వచ్చే వరద వలన పంట కాలువలు కోసుకుపోకుండా ఉండేందుకు అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు వనపర్తి తూడి మేఘారెడ్డి పేర్కొన్నారులిబిశ్రీ రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారం బుధవారం నిర్వహించిన రథోత్సవ కార్యక్రమానికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వనపర్తి రాజవంశీయులు రాజా కృష్ణదేవరావు గారు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారులిబిఅనంతరం స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని ఆలయంలో నుంచి పల్లకిలో ఊరేగింపుగా రథం వద్దకు చేర్చారుఅనంతరం రథోత్సవ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి రథాన్ని లాగారులిబి

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ**

శ్రీరంగాపురం గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని ఎంతో చరిత్ర కలిగిన ఈ ప్రాంతాన్ని రూ 5 కోట్లతో టూరిజం హబ్బుగా మార్చనున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు

రూ. 2 కోట్ల రూపాయలతో ఆలయానికి సంబంధించిన ప్రధాన రహదారిని బాగు చేయనున్నట్లు ఆయన తెలిపారు.1 కోటి 50 లక్షల రూపాయలతో అతిథి గృహాలను అభివృద్ధి చేయనున్నట్లు ఆయన తెలిపారు.రూ. 24 కోట్ల రూపాయలతో నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో శ్రీ రంగనాయక సముద్ర వెనకాల ఉన్న పంట పొలాలలోని కాలువలను బలోపేతం చేసేందుకు కేటాయించినట్లు ఎమ్మెల్యే తెలిపారు



కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మద్దిలేటి వనపర్తి మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, పెబ్బేర్ మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వైట్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు మార్కెట్ యార్డ్ అధ్యక్షులు ప్రమోదిని రెడ్డి, ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి, శ్రీరంగపురం మండల నాయకులు శ్రీహరి రాజు, పెబ్బేరు మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో భేటీ సీఎం రేవంత్.

న్యూఢిల్లీ, మార్చి 04.( వార్త నిర్భయం) తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి న్యూఢిల్లీ పర్యటన బిజీ బిజీగా సాగుతోంది. బుధవారం రాత్రి కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. అందుకోసం అమిత్ షా కార్యాలయానికి సీఎం రేవంత్ రెడ్డి చేరుకున్నారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలు చర్చించినట్లు సమాచారం. సీఎం వెంట తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి, ఎస్ఐబీ ఐజీ సుమతి, ఇంటెలిజెన్స్ అదనపు డైరెక్టర్ విజయ్ కుమార్ ఉన్నారు. అదీకాక ఇటీవల పలువురు మావోయిస్టు అగ్రనేతలు దేవ్ జీ అలియాస్ తిప్పిరి తిరుపతి, మల్లా రాజిరెడ్డి, నూనె నర్సింహరెడ్డి తదితరులు తెలంగాణ ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు.దేశంలో మావోయిస్టులు నిర్మూలిం చేందుకు కేంద్రం నిర్దేశించుకున్న లక్ష్యం ఆపరేషన్ కగార్ మరికొద్ది రోజుల్లో ముగియనుంది. అలాంటి వేళ.. మార్చి మొదటి వారంలో అగ్రనేతలంతా ఒకేసారి తెలంగాణ ప్రభుత్వం ఎదుట లొంగిపోవడం దేశవ్యాప్తంగా చర్చ జరిగింది. అలాగే మావోయిస్ట్ పార్టీ కార్యదర్శి గణపతి అలియాస్ ముప్పాళ్ల లక్ష్మణ రావు నేపాల్‌లో ఉన్నారంటూ వార్త కథనాలు వెలువడ్డాయి. ఆయన ప్రస్తుతం వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్నారని సదరు కథనాల్లో స్పష్టం చేశారు. ఆయన్ని స్వదేశం తీసుకొచ్చేందుకు తెలంగాణ పోలీసులు ఇప్పటికే రంగంలోకి దిగారాంటూ ప్రచారం సాగుతోంది.ఇంకోవైపు దశాబ్దాలుగా అజ్ఞాతంలో ఉన్న గణపతి లొంగిపోవాలంటూ ఆయన సోదరుడు ఇప్పటికే మీడియా ద్వారా కోరిన విషయం విదితమే. ఈ మావోయిస్ట్ అగ్రనేతలు ఆసిఫాబాద్ అడవుల్లో పోలీసులు ఎదుట లొంగిపోయారు. వీరి లొంగుబాటులో తెలంగాణ పోలీసులు అత్యంత కీలకంగా వ్యవహరించారనే ప్రచారం సాగుతోంది. అలాంటి వేళ..



సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో డీజీపీతోపాటు సుమతి, విజయ్ కుమార్‌లను అమిత్ షా స్వయంగా అభినందించనున్నారని చర్చ నడుస్తోంది.

# వస్త్ర దుకాణాన్ని సందర్శించిన ఎమ్మెల్యే.


వనపర్తి ప్రతినిధి మార్చి 4

(వార్త నిర్భయం)వనపర్తి పట్టణంలోని చందనా బ్రదర్స్ వస్త్ర దుకాణాన్ని బుధవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన వస్త్ర దుకాణంలో విధులు నిర్వహించే ఇబ్బందితో మాట్లాడారు ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే కి వారి వస్త్ర దుకాణం తరపున జ్ఞాపికను అందజేసి కృతజ్ఞతలు తెలిపారుకార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు బ్రహ్మచారి, నాయకులు ఎస్ ఎల్ ఎన్ రమేష్, నక్క రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కాటం ప్రదీప్ కుమార్ గౌడ్

దేవరకద్ర మార్చి 3 వార్త నిర్భయం : – దేవరకద్ర మున్సిపల్ కేంద్రంలో శాలి వెంకటన్న అనారోగ్యంతో మరణించడంతో ఇట్టి విషయం తెలుసుకున్న కాటం ప్రదీప్ కుమార్ గౌడ్ బుధవారం వారి నివాసానికి వెళ్లి మృతిని పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించరు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబ సభ్యులను మనోధర్యం కలిగి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కురువ రాందాస్, జెట్టి నరసింహ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## తాగునీటి సమస్య తీర్చిన సర్పంచ్ వార్డ్ మెంబర్.

ఏదుల మార్చి 04( వార్త నిర్భయం)ఏదుల మండల కేంద్రంలో బుధవారం 11వ వార్డులో తాగునీటి సమస్యను సర్పంచ్ సహకారంతో 11వ వార్డు నెంబర్ దాసరి రాముడు తాగునీటి సమస్యను పరిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 11వ వార్డు మెంబరు దావరీ రాముడు సంపయ్య యాదవ్ అలాగే ప్రజలకు ఏ సమస్య ఉండకూడదు మరియు గ్రామంలో ఉన్న ప్రతి సమస్యను పరిష్కారానికి కృషి చేస్తామని ఓట్లేసిన ప్రజలకు జవాబుదారితనంగా ఉండాలని కోరడం జరిగింది. ఇలాంటి ఏ సమస్య వచ్చినా గ్రామపంచాయతీ సర్పంచ్ దగ్గరికి తీసుకెళ్లాలని ప్రజలు కోరుకుంటున్నారు ఇలాంటి అభివృద్ధి తొందరగా పట్టించుకుంటే ఏ వార్డ్ నెంబర్ అయినా సర్పంచులైన సేవలు అందుబాటులో ఉంటే ప్రజలకు చాలా మేలు కోరుకున్నట్టు అవుతారు

## పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

**సర్పంచ్ ఎస్ వెంకట్ రెడ్డి**



దేవరకద్ర మార్చి 3 వార్త నిర్భయం : – దేవరకద్ర నియోజకవర్గం లోని కౌకుంట్ల మండల పరిధిలోని ముచ్చింతల గ్రామంలో గ్రామ సర్పంచ్ సంగిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, ఉపసర్పంచ్ గద్దె నితిన్ కుమార్ లు కలిసి అంగన్వాడి సెంటర్లు ఆరోగ్య కేంద్రంలను పరిశీలించారు. అంగన్వాడి సెంటర్లో గర్భిణీ స్త్రీలకు బాలింతలకు పోషక ఆహారం అందించే విషయాల



గురించి అడిగి తెలుసుకొని అంగన్వాడి సెంటర్ ల పనితీరును పరిశీలించారు. గర్భిణీ స్త్రీలకు పోషక ఆహారం గుడ్లు సర్పంచ్ వెంకటేశ్వర్ రెడ్డి పంపిణీ చేశారు. గ్రామంలోని ఆరోగ్య కేంద్రంలో పాల్గొని సర్పంచ్ ఉప సర్పంచ్ బీపీ, షుగర్ చెక్ చేసుకున్నారు. డాక్టర్ సిబ్బందితో మాట్లాడి గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరికి బీపీ షుగర్ ఇంకా మిగతా వ్యాధులు పరిశీలించి మెడిసిన్ ఉచితంగా అందివ్వాలని ఆశా వర్కర్లకు డాక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అంజనా దేవి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మైపాల్ రెడ్డి, వార్డు సభ్యులు ఉల్లి రాజు, కావాలీ అనురాధ, ఉల్లి గోవిందమ్మ, బోయ మహేందర్ పాల్గొన్నారు.

## ఎర్రగట్టు ఆలయంలో అభివృద్ధి పనులు.



ఏదుల మార్చి 04( వార్త నిర్భయం)

ఏదుల ఎర్రగట్టు పై వెలసిన వీరాంజనేయ స్వామి సన్నిధిలోని కమిటీ హాల్ దగ్గర భక్తుల అవసరాల నిమిత్తం అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు భక్తుల అవసర నిమిత్తం బాత్రూం కోసం ముగ్గు వేసిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాటముని పరశురాం యాదవ్ అధికారులు ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## ప్రజా పాలన కాదు ప్రజా వ్యతిరేకత పాలన.

## కాంగ్రెస్ పాలనలో రిజర్వాయర్ కష్టాలు

**66 వ రోజు కు చేరుకున్న గొల్లపల్లి చీర్కపల్లి రిజర్వాయర్ ధర్నా**




ఎదుల మండలం మార్చి 04 (వార్త నిర్భయం)

ఏదుల మండలంలో చీర్కపల్లి రిజర్వాయర్ వ్యతిరేక అఖిల పక్ష పోరాట సమితి శాంతియుత నిరసన దీక్ష 66వ రోజుకు చేరింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇది ప్రజా పాలన కాదని ప్రజా వ్యతిరేక పాలనాని ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు కాంగ్రెస్ పాలనలో ప్రజలకు రైతులకు కష్టాలు మొదలయ్యాయని ప్రజా సమస్యలు పట్టని ఈ పాలకులకు ప్రజా ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకోవడం తప్ప ఈ ప్రభుత్వానికి రైతులు అంటే ఎంత చిన్నచూపో అర్థం అవుతుంది. ఎన్నికల్లో రైతులకు మరియు ప్రజలకు మాయ మాటలు చెప్పి ఓట్లు వేయించుకొని ఇప్పుడు రైతులను వారి సమస్యలను నిర్లక్ష్యం చేయడం సిగ్గుచేటు అని అఖిల పక్ష పోరాట నాయకులు ఎద్దేవా చేశారు.